సమస్యలుంటే సాక్షికి చెప్పండి

మీ సమస్యలు, ప్రజోపయోగ సూచనలు, ఇతర అంశాలను కింద ఫోన్ నంబర్‌కు వాట్సాప్ చేయండి

97053 47483

నంబర్‌ను సంప్రదించండి

దర్జాగా బడ్డీల ఏర్పాటు



టీటీడీ కల్యాణ మండపం ఎదుట ఏర్పాటు చేసిన రెండు అనధికారిక బడ్డీలు



బడ్డీలు ఏర్పాటు చేసిన చోట ఇటీవల తొలగించిన విద్యుత్ స్తంభాలు

- టీటీడీ కల్యాణ మండపం ద్వారం ఎదుట ఇబ్బందికర పరిస్థితి
- విద్యుత్ శాఖ ఉద్యోగి నిర్వాకమంటున్న స్థానికులు

ఎంవీపీకాలనీ: స్థానిక టీటీడీ కల్యాణ మండపం ఎదుట అనధికారికంగా బడ్డీలు ఏర్పాటు చేయడం మరోసారి వివాదాస్పదమైంది. ఇప్పటికే ఇక్కడ అనేక అనధికారిక దుకాణాలు ఉండటంతో రోడ్డుకు ఇరువైపులా అధ్వాన పరిస్థితులు నెలకొన్నాయి. దీనికి తోడు కల్యాణ మండపం గేటును ఆనుకొని మరో రెండు బడ్డీలు పెట్టడం మరిన్ని విమర్శలకు తావిచ్చింది. ఎంవీపీ కాలనీ సెక్టార్–5, సెక్టార్–8లను ఆనుకొని ఉన్న టీటీడీ కల్యాణ మండపం, ఈ కౌంటర్ భవనాల చుట్టూ ఉన్న రోడ్డు ఇప్పటికే అనధికారిక బడ్డీలతో నిండిపోయింది. ఒకప్పుడు సర్వాంగ సుందరంగా ఉండే టీటీడీ కూడలి పరిసరాలు ఈ దుకాణాల కారణంగా ఘోరంగా మారింది. టీటీడీ కల్యాణ మండపం, ఈ కౌంటర్ భవనాల్లోకి వెళ్లాలంటేనే భక్తులకు విసుగుపోయే పరిస్థితులు నేడు నెలకొన్నాయి.

ఈ కల్యాణ మండపాన్ని ఆనుకొని విద్యుత్ శాఖ ఉద్యోగి ఒకరు తాజాగా రెండు బడ్డీలు పెట్టడం పెద్ద దుమారం రేపింది. గతంలో అక్కడ విద్యుత్ స్తంభాల సముదాయం శిథిలావస్థలో ఉండగా.. ఇటీవల 'సాక్షి'లో దానిపై వార్తలు వచ్చాయి. దీంతో ఆ స్తంభాల సముదాయాన్ని విద్యుత్ శాఖ అధికారులు తొలగించారు. ఇదే అదునుగా ఆ శాఖలో విధులు నిర్వర్తిస్తున్న ఓ ఉద్యోగి ఈ స్థలంలో ఎవ్వరూ బడ్డీలు పెట్టొద్దని, దాన్ని తాను రిజర్వ్ చేసుకున్నానని పలువురిని హెచ్చరించినట్లు తెలిసింది. ఈ క్రమంలో అతడే రెండు బడ్డీలను తయారు చేయించి దర్జాగా అక్కడ పెట్టినట్లు పలువురు స్థానికులు తెలియజేశారు. దీంతో ఆ ఉద్యోగి తీరుపై స్థానిక వ్యాపారులు ముక్కున వేలేసుకుంటున్నారు. ఈ బడ్డీల కారణంగా టీటీడీ కల్యాణ మండపంలోకి వెళ్లే ప్రవేశ ద్వారం వద్ద ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నట్లు పేర్కొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఈ విషయంపై స్థానిక టౌన్ ప్లానింగ్ కార్యదర్శి దివ్య వివరణ కోరగా.. టీటీడీ కల్యాణ మండపం కూడలి వద్ద అనధికారిక బడ్డీల ఏర్పాటు విషయం తమ దృష్టికి వచ్చిందని, త్వరలోనే వాటిని తొలగిస్తామని తెలిపారు.

పందిమెట్టలో మద్యం దుకాణం వద్దు



నిరసన తెలుపుతున్న స్థానిక స్థానికులు

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డు దసపల్లా హిల్స్ దరి పందిమెట్ట ప్రాంతంలో మద్యం దుకాణం ఏర్పాటును వ్యతిరేకిస్తూ శనివారం ఐద్వా నాయకురాలు కె.మణి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా తమ ప్రాంతంలో కొందరు వ్యక్తులు మద్యం దుకాణం దక్కించుకున్నారని తెలిపారు. ఇది నిబంధనలకు పూర్తి విరుద్ధంగా ఉందని, నివాస గృహాల మధ్య వైన్ షాపు ఏర్పాటు చేయడం తగదన్నారు. ముఖ్యంగా ఈ ప్రాంత ఇలవేల్పు ముత్యాలమ్మ దేవాలయానికి అతి చేరువలో మద్యం దుకాణం వచ్చిందన్నారు. నిబంధనల ప్రకారం దేవాలయాలకు వంద మీటర్ల లోపు మద్యం దుకాణాలు ఉండరాదని ఆమె గుర్తు చేశారు. స్థానిక మహిళల మానప్రాణాలకు, మనోభావాలకు సంబంధించిన విషయమన్నారు. వీరు ఇక్కడ మద్యం విక్రయించడానికి వీలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అధికారులను కోరారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు, అధిక సంఖ్యలో స్థానిక మహిళలు పాల్గొన్నారు.

ఏయూ హాస్టల్ మెస్‌ల తనిఖీ



మెస్‌లో భోజన నాణ్యతను పరిశీలిస్తున్న ఏయూ వీసీ శశిభూషణరావు

విశాఖ సిటీ: ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సైన్స్ కళాశాల విద్యార్థుల హాస్టల్ మెస్‌లను శనివారం వీసీ ఆచార్య జి.శశిభూషణరావు, రెక్టార్ ఆచార్య ఎన్.కిశోర్‌బాబు, రిజిస్ట్రార్ ఇ.ఎన్.ధనుంజయరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి మెస్‌ల్లో అందిస్తున్న భోజన నాణ్యత, రుచిపై ఆరా తీశారు. మెస్‌లకు సరఫరా చేసే కూరగాయలు, నిత్యావసర సరకుల నాణ్యతను సైతం స్టోర్ రూమ్‌కు వెళ్లి పరిశీలించారు. భోజన నాణ్యతలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని చీఫ్ వార్డెన్లు, సహాయక వార్డెన్లను ఆదేశించారు. సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు. పర్యటనలో భాగంగా హాస్టల్ వద్ద దివ్యాంగ విద్యార్థులతో వీసీ మాట్లాడారు. తమకు ఉపయుక్తంగా ఉండేలా బ్యాటరీ వాహనం ఏర్పాటు చేయాలని విద్యార్థులు వీసీని కోరారు. స్పందించిన ఆయన వెంటనే బ్యాటరీ వాహనాన్ని మంజూరు చేస్తామని, త్వరలోనే అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చీఫ్ వార్డెన్లు ఆచార్య ఎ.పల్లవి, బి.మునిస్వామి, ఎస్.హరనాథ్, కె.రమేష్ బాబు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ వై.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ హోమ్ లోన్ ఉత్సవ్ ప్రారంభం



ప్రసంగిస్తున్న డీజీఎం పంకజ్‌కుమార్

ఏయూక్యాంపస్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెండు రోజుల హోమ్ లోన్ ఉత్సవ్ శనివారం బీచ్ రోడ్డులోని బే వ్యూ హోటల్‌లో ప్రారంభమైంది. స్టేట్ బ్యాంక్ ఏవో డిప్యూటీ జనరల్ మేనేజర్ పంకజ్‌కుమార్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోమ్‌లోన్ ఉత్సవ్‌ను విశాఖ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థలను ఒకేచోట చేర్చి, రుణాలు అందించే సదుపాయాలను ఏర్పాటు చేశామన్నారు. వినియోగదారులు తమకు నచ్చిన ప్రాజెక్టును, ప్రాపర్టీని ఎంపిక చేసుకునే అవకాశంతోపాటు లోన్ సంబంధిత సేవలు ఇక్కడ కల్పిస్తున్నామన్నారు. 21కి పైగా నిర్మాణ సంస్థలు తమ స్టాళ్లను ఏర్పాటు చేశాయని చెప్పారు. అత్యల్ప వడ్డీ రేటు 8.45 నుంచి ప్రారంభం అవుతుందన్నారు. ప్రోసెసింగ్ ఫీజు లేకుండా త్వరితగతిన రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. వినియోగదారుల అవసరాలు, రియల్ ఎస్టేట్ మార్కెట్ వృద్ధిని అనుసంధానిస్తూ ఈ ఉత్సవ్ చేపట్టామన్నారు. క్రెడాయ్ అధ్యక్షుడు ధర్మేంద్ర, నరెడ్కో అధ్యక్షుడు రాజశేఖర్, వైశాఖి బిల్డర్స్ పార్ట్నర్ సత్యప్రసాద్ తదితరులు ప్రసంగించారు. అనంతరం ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు తిలకించారు.

డ్రైనేజీకి మరమ్మతులు



పనులను పరిశీలిస్తున్న పల్లా దుర్గారావు

బీచ్‌రోడ్డు: జీవీఎంసీ 28వ వార్డు భానోజీనగర్‌లో డ్రైనేజీకి సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. కార్పొరేటర్ పల్లా అప్పలకొండ సూచన మేరకు నిర్వహించిన ఈ పనులను శనివారం వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి పల్లా దుర్గారావు పరిశీలించారు. పనులు నాణ్యంగా చేయాలని సూచించారు.

క్లుప్తంగా

పరిసరాల శుభ్రతతో ఆరోగ్యం పదిలం



స్వచ్ఛ భారత్‌లో పాల్గొన్న ఏయూ రిజిస్ట్రార్ ధనుంజయరావు, విద్యార్థులు

విశాఖ సిటీ: పరిసరాల పరిశుభ్రతతో మెరుగైన ఆరోగ్యం కలుగుతుందని విద్యార్థులకు ఏయూ రిజిస్ట్రార్ ధనుంజయరావు సూచించారు. ఏయూ విద్యా విభాగం ఆధ్వర్యంలో శనివారం క్యాంపస్‌లో స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఏయూ క్యాంపస్‌ను పరిశుభ్రంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దడానికి విద్యార్థులు, ఉద్యోగులు, ఆచార్యులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆచార్య టి.షారోనురాజు మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఏయూ వీసీ శశిభూషణరావు ఆదేశాల మేరకు ఏయూలో స్వచ్ఛ భారత్‌ను నిరంతర కార్యక్రమంగా నిర్వహించాలని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ ఆలీ, డాక్టర్ సాల్మన్, డాక్టర్ హేమలత, డాక్టర్ ప్రకాష్, డాక్టర్ వెనిలా కుమారి, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

బయోడైవర్సిటీ పార్క్‌లో విద్యార్థినుల సందడి



బయోడైవర్సిటీ పార్క్‌లో మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులు

బీచ్‌రోడ్డు: విశాఖ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల బోటనీ విభాగం విద్యార్థినులు శనివారం పెదవాల్తేరులోని బయోడైవర్సిటీ పార్క్‌ను సందర్శించారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.మంజుల, డిపార్ట్‌మెంట్ హెడ్ లావణ్య విద్యార్థినులకు వివిధ రకాల మొక్కల గురించి వివరించారు. విద్యార్థినులు ఎంతో ఆసక్తితో మొక్కల శాస్త్రీయ నామాలు, వాటి వల్ల కలిగే ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు.

జూలో ముగిసిన బయాలజిస్టుల వర్క్‌షాప్



వర్క్‌షాప్‌లో పాల్గొన్న వివిధ జూ పార్కుల బయాలజిస్టులు, అధికారులు

ఆరిలోవ: జూలో నిర్వహిస్తున్న బయాలజిస్టుల వర్క్‌షాప్ శనివారంతో ముగిసింది. సెంట్రల్ జూ అథారిటీ, ఇందిరాగాంధీ జూ పార్కు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఈ వర్క్‌షాప్ ఈ నెల 24న ప్రారంభమైన విషయం తెలిసిందే. దేశంలోని 15 రాష్ట్రాలకు చెందిన జూ పార్కుల నుంచి బయాలజిస్టులు పాల్గొన్నారు. యానిమల్ ఎన్‌క్లోజర్ల డిజైన్‌తో పటు వాటి సంరక్షణలో భాగంగా వివిధ అంశాలపై చర్చించారు. బయాలజిస్టులు పనిచేసిన జూ పార్కుల్లో నిర్వహణ, అనుభవాల గురించి చర్చించారు. జూ పార్కుల్లో వన్యప్రాణులకు ఎలాంటి సంరక్షణ చర్యలు చేపట్టాలో అధికారుల ద్వారా తెలుసుకున్నారు. వర్క్‌షాప్ ముగింపు సందర్భంగా విశాఖ సీసీఎఫ్ బి.ఎం.దివాన్ మైదీన్, ఇన్‌చార్జి జూ క్యూరేటర్ జి.మంగమ్మ బయాలజిస్టులకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అసిస్టెంట్ క్యూరేటర్లు గోపి, గోపాలరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్య సంరక్షణ

ఏయూక్యాంపస్: మనం ప్రతి రోజూ తీసుకునే ఆహారంలో పోషక పదార్థాలకు అధిక ప్రాధాన్యమివ్వాలని పోషకాహార నిపుణులు సూచించారు. బీచ్ రోడ్డులోని ఒక హోటల్‌లో శనివారం ఆరోగ్యకరమైన జీవన శైలి అంశంపై జరిగిన అవగాహన సదస్సులో న్యూట్రిషన్ వెల్‌నెస్ కన్సల్టెంట్ కృష్ణస్వామి మాట్లాడారు. పండగ సమయాల్లో చక్కెరతో కూడిన పదార్థాలు, పిండి పదార్థాలు కలిగిన చిరుతిళ్లు తినడం వల్ల బరువు పెరుగుతారన్నారు. రక్తంలో చక్కెరను నియంత్రించడానికి బాదం తరహా గింజలు ఎంతో మంచివన్నారు. డైటిటిక్స్ విభాగాధిపతి రితికా సమర్థన్ మాట్లాడుతూ ప్రతి రోజూ ఒక గుప్పెడు బాదం మన ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల కార్బోహైడ్రేట్‌ల ప్రభావం తగ్గించి, చక్కెర స్థాయిలను నియంత్రించడం సాధ్యపడుతుందన్నారు. ఆయుర్వేదం, సిద్ధ, యునాని వైద్యాల్లో బాదం ప్రాముఖ్యాన్ని వివరించారన్నారు. ఫిట్‌నెస్ కోచ్ యాస్మిన్ కరాచీవాలా, డాక్టర్ రోహిణి పాటిల్, డాక్టర్ మధుమిత కృష్ణన్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా డిగ్రీ కళాశాలకు నాక్ ఏ గ్రేడ్

మద్దిలపాలెం: డాక్టర్ వి.ఎస్.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నాక్ బృందం ఏ గ్రేడ్‌ను కేటాయించింది. నాక్ బృందం ఈ నెల 18, 19 తేదీల్లో కృష్ణా కళాశాలను సందర్శించింది. దీనిలో భాగంగా కళాశాలలోని అన్ని విభాగాలను తనిఖీ చేసింది. అనంతరం బృందం కళాశాలకు ఏ గ్రేడ్‌ను కేటాయించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ ఐ.విజయబాబు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందిని ఆయన అభినందించారు.

అంధ బాలికల పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

మహారాణిపేట: సాగర్‌నగర్–ఎండాడ ఏరియాలో ఉన్న అంధ బాలికల పాఠశాలలో విద్యార్థులకు శనివారం వైద్య పరీక్షలు నిర్వహించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో వైద్యులు పరీక్షలు నిర్వహించారు. 48 మంది విద్యార్థులను చిన్న పిల్లల వైద్యులు, దంత వైద్యులు, కంటి పరీక్ష నిపుణులు పరీక్షించి వారికి చికిత్స అందించారు. జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.వి.సమత, వైద్యులు డాక్టర్ వి.సంధ్యారాణి, డాక్టర్ సీహెచ్ సౌజన్య, డి.భువనేశ్వరి, ఎ.ప్రియాంక పాల్గొన్నారు.

డయేరియాపై అప్రమత్తం

డయేరియా ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు ఆదేశించారు. సాగర్‌నగర్, ఎండాడలోని బాలాజీ నగర్ పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని శనివారం సందర్శించిన ఆయన.. అక్కడ జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



ప్రభుత్వ ఛాతీ ఆస్పత్రిలో రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

మహారాణిపేట: రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ వైద్యాధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం ఆయన నగరంలోని ప్రభుత్వ ఛాతీ ఆస్పత్రి, మానసిక ఆస్పత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను పరిశీలించారు. ముందుగా ప్రభుత్వ ఛాతీ ఆస్పత్రిలో వార్డుల్లో పర్యటించి రోగులతో మాట్లాడారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ల్యాబ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓపీ చెక్ చేసి హాజరు పట్టికను పరిశీలించారు. ఆస్పత్రిలో మౌలిక సదుపాయాలను కల్పించాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ మానసిక ఆస్పత్రిలో రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి పర్యవేక్షకులు, వివిధ విభాగాల వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్‌తోపాటు మానసిక ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వి.రామిరెడ్డి, హెచ్‌వోడీ డాక్టర్ డి.విజయలక్ష్మి, పర్యవేక్షణ అధికారి డాక్టర్ తులసీధర్ రెడ్డి, ఛాతీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్‌కుమార్ ఉన్నారు.

పర్యావరణ హితంగా జీవిద్దాం



విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తున్న విశ్రాంత ఆచార్యుడు ఇ.యు.బి.రెడ్డి

మద్దిలపాలెం: పర్యావరణ హితంగా జీవించేందుకు వాతావరణం వేడెక్కకుండా యువత కృషి చేయాలని ఆంధ్రా యూనివర్సిటీ పర్యావరణ విభాగం విశ్రాంత ఆచార్యుడు ఇ.యు.బి.రెడ్డి కోరారు. వ్యాస్ ఎన్‌జీవో, ఆస్ట్రేలియన్ కాన్సులేట్ జనరల్ సంస్థలు శనివారం మద్దిలపాలెంలోని ఓ ప్రైవేట్ స్కూల్‌లో నిర్వహించిన యూత్ ఫర్ క్లైమేట్ చేంజ్ వర్క్‌షాప్‌లో ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడారు. విద్యార్థులు మట్టి ప్రమిదలు తయారు చేయడం ఆనందదాయకమన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను కాపాడుకోవాలని, విద్యార్థులు మొక్కలు నాటి పెంచాలని కోరారు. చాలా సంస్థలు పర్యావరణ పరిరక్షణకు ముందుకొస్తున్నాయన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ విద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణను గురుతర బాధ్యతగా స్వీకరించాలని సూచించారు. వ్యాస్ సంస్థ కో ఆర్డినేటర్ జె.రాజేశ్వరి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం తమ సంస్థ విశాఖలోని పలు విద్యా సంస్థల్లో విద్యార్థులతో కలిసి పనిచేస్తోందన్నారు. వాతావరణం వేడెక్కకుండా యువత కృషి చేసేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ ప్రతినిధులు రామ అప్పారావు, వెంకట్, ఎకో వారియర్ జె.వి.రత్నం, ఎన్విరాన్మెంటల్ వలంటీర్లు జె.రవితేజ, ఐ.కృష్ణకుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

సండే క్లాసిఫైడ్స్ — సాక్షి

Automobiles

VEHICLE FOR SALE

■ Tata Safari Adv+ 7 Seater Top End Apr 23 Regd Showroom Condition Family used Contact Owner. Ph : 74068 99665 [V- 6574]

Education

■ A.P. ఓపెన్ స్కూల్ 10th, 12th, ఆంధ్రా, నాగార్జున యూనివర్సిటీల నుండి డిస్టెన్స్ B.A. B.Com, B.Sc, MA, M.Com, M.Sc, MBA, MCA లకు పాస్ గ్యారంటీ గైడెన్స్. ఫోన్ : 99668 48898 [V- 786948]

Real Estate

FOR SALE

■ 173.5 sq yrds(38x41) Site for Sale at Kakani Nagar (NAD), Near Bus stop, @ 8125684284 [WB-25857]

FLAT FOR SALE


■ 3 BHK 1580 Sft. North / East facing 2nd floor, S.K.Residency, Nr. Rythu Bazar, Narashimhanagar, Akkayyapalem, Vizag. Asif shariff. Ph : 83330 24756 [V- 6587]

■ New 3 Bedroom, 1600 Sft. North Facing Flats for sale @ Lawsons Bay Colony, Vizag. Ph ; 99492 92699, 99899 66339 [V- 6249]

■ Muralinagar, 80 Ft. Road, NGGO's Colony, 950 Sft. & Car Parking 80 Sft., Opp. : Vaibhav Venkateswara Temple, Vizag. Ph : 95731 88021, 99489 95010 [V- 2708]

FLATS FOR SALE

READY TO OCCUPY



GATED COMMUNITY
IN THE HEART OF THE CITY
PEDDAWALTAIR VISAKHAPATNAM
GROUND AND FIRST FLOOR FLATS ONLY AVAILABLE
✆ 7382516799 8309224184
E-Mail: customers.gayathriestates@gmail.com
Web: www.gayathriestates.com

■ 2&3 BHK Permium Owner Flats Ready to Occupy with OC @ Facing Thagarapuvalasa to Bheemili Main Road (Vizag) for Sale Contact Direct Owner. Ph : 74068 99665 [V- 6575]

■ 2 BHK 930 Sft. New Constructed E/F, W/F Flats for sale. Car Park, Mahadev Enclave Sivajipalem, Sivaji Park Opp. Road. Ph : 88976 44804, 81437 33242 [V- 12763]

■ 2BHK E&W 1200Sqft Full Furnished 80' Feet Road, Venkatadri nagar, Sujatha nagar Harsha Residency 8764366909 [HA-98774]

HOUSE FOR SALE

■ VUDA 3 BHK Duplex Houses for Sale. 2400 Sft with Car Parking at Sujathanagar, Teachers layout. Contact: 98482 15235, 0891-2558326. [V- 823843]

■ Pendurthi - Juthada లో 40 లక్షలకే Duplex ఇల్లు కట్టించి ఇవ్వబడును & క్రొత్త ఇండివిడ్యువల్ G+1 ఇల్లు N/F 140, S/F 160 Sq.Y వుడా అప్రూవ్ అమ్మకానికి కలవు. ఫోన్ : 93987 96679, 94401 65171 [V- 6580]

PLOT FOR SALE

■ 200 Sqy. East Facing, 30 Feet Road, Nr. NH-5, Visalakshi Nagar, D.A.Ramayya, A to Z Realestate. Ph : 95421 56666 [V- 6346]

■ శీలానగర్ కాపు జగ్గరాజుపేట డాక్‌యార్డ్ కాలనీలో 320 Sq.yrds నార్త్ ఈస్ట్ కార్నర్ బిట్ స్థలం (చదరపు గజం 22,000/-) అమ్మకమునకు & డెవలప్మెంట్ కలదు. ఫోన్ : 63041 92956 / 83415 39119 [V- 12790]

■ దీపావళి ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్ 5 లక్షలకే 100 గజాలు, విశాఖ వార్డు పరిధిలో 75 బిట్లు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్, EMI కలదు. సంప్ర॥ 70936 32399/8019 624319. [V-786949]

■ పెందుర్తి సాధుమఠం రమణ గారి ఉడా లే-అవుట్‌లో 183 గ॥ (సౌత్), పెదగాడి 267 గ॥, N/E కార్నర్ & దేవాత్రునిపాలెం సాయి భారతి ఉడా లే - అవుట్‌లో 467 గ॥, N/E కార్నర్ కలవు. ఫోన్ : 91547 99799 [V- 12670]

■ VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., బందరు రోడ్డు, నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP, AP CRDA ప్లాట్స్ చ॥గ॥ 1,900/- నుండి 12,900/- ఇళ్ళ మధ్యలో ఇళ్ళ ప్లాట్స్. సంప్ర: 93985 76997 [B-93]

Services

GOLD LOANS

■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 12678]

HOUSE KEEPING

■ Spot Cleaners : Professional, Reliable Cleaning Services for Homes and Offices, Trained staff, Eco-Friendly Products and satisfaction guaranteed. for your first clean. Call us at Today : 96037 50428, 88862 93996 [V- 786845]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం. వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్ : 87904 49799, 90103 92178 [V- 823872]

CHANGE OF NAME

I, VIYYAPU SWAPNA KUMARI, W/o.Viyyapu Gowri Shankar Naresh, residing at D.No.8-28-7, Tamil Street, Chinna Waltair, Visakhapatnam-530017, Andhra Pradesh. Change my name from VIYYAPU SWARNA (Old Name) to VIYYAPU SWAPNA KUMARI (New Name). Henceforth I am being called as VIYYAPU SWAPNA KUMARI (New Name) for all purposes.

LOSS OF PASSPORT

I, ALLUMALI NOOKARAJU, S/o. A.Satyanarayana, Resident of D.No. 23-7-60, Simhagiri Colony, Gajuwaka, Visakhapatnam - 530026. I have lost my Passport bearing No. Y1463658 while I was traveling from Gajuwaka to Simhagiri Colony by bike.If anyone find my passport please return to the above Address. please Contact. 9030863106

SEPTIC TANK CLEAN

■ విజయ్ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-2704]

Wanted

■ మా బ్యాంకింగ్ రిటైల్ Asst. లో పనిచేయుటకు డాక్యుమెంట్స్ కలెక్షన్ మేనేజర్స్ - 20, టెలీకాలర్స్-30, ప్రాసెసింగ్ మేనేజర్స్-20, బ్రాంచ్ మేనేజర్స్-5, రిక్రూట్‌మెంట్ మేనేజర్స్, రిసెప్షనిస్ట్, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్స్. వయస్సు : 28 సం॥లోపు, M/F కావలెను. జీతం : 20K - 30K, భోజనం, వసతి కలదు. ఫోన్: 86398 43342 [V- 823902]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ. పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M-1185495]

■ Wanted Diploma Civil Engineer to work at Bank Valuer Office, Vizag. Send to Resume Whatsapp - 95057 99599 [V- 823903]

■ Wanted - Designers / DTP Operators - 2 Nos, Photoshop / AI / Corel / ID. Ramatalkies Road, Vizag. Ph : 99335 40011 [V- 1315]

■ Pharmacist Required with Min. 2 to 3 Years Experience for Medical & Surgicals shop at Gopalapatnam, Vizag. Ph : 88979 75923 [V- 977]

■ Wanted Female Teachers for LKG, UKG & 1st to 3rd & English, Hindi, Telugu Subjects Teachers for 4th to 7th Std. English Fluency is must. Sal. : 10,000/-. Ph : 95811 26947, Old Post Office [V- 823879]

■ Wanted Qualified Teachers for English, Maths from (VIII-X) & English, Maths & EVS for (III-V). Little Garden School, Town Kotha Road, VSP-1. Ph : 98486 97336, 86395 66285 [V- 6589]

■ Wanted DTP Operator (M/F) Telugu Typing Must. All in One Computer works. Office : Sri Deva Consultancy. Vepagunta. Ph : 88860 77750, 88855 55889 [V- 12791]

■ 18 సం॥ నిరంతరంగా కొనసాగుతున్న ప్రముఖ పేరు పొందిన కంపెనీలో పనిచేయుటకు 30 సం॥ నిండిన M/F, House wifes, Rtd. Persons, Managers కావలెను. శాలరీ + Incentive కలదు. సంప్ర : 95737 58576 [V- 450]

■ MANIRAJ Electro Mobiles - మల్టీ ఎలక్ట్రిక్ వెహికల్ షోరూమ్‌లో పనిచేయుటకు మెకానిక్ / సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ ✆ 79972 26984, 79976 38005. [O-793916]

■ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను/ పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ: 18K Ph: 9160900024/ 9640400073 [HA-796285]

■ ప్రముఖ ISO సంస్థగా పేరుగాంచిన విశాఖపట్నం న్యూ బ్రాంచ్‌లో ఈ క్రింది ఖాళీలు భర్తీ చేయబడును. మేనేజర్స్, సూపర్ వైజర్స్, అసిస్టెంట్స్ - స్త్రీలు / పురుషులు. కనీసం 2 సం॥ ఏదైనా సంస్థలో అనుభవం కలిగిన వారు, మార్కెటింగ్ రంగం వారికి, స్త్రీలకు ప్రాధాన్యత, నో ఫీల్డ్ వర్క్, వయసు : నో బార్, ఆదాయం 80,000/- పైబడి. మీ అనుభవాన్ని ప్రాతిపదికగా పైన పేర్కొన్న Jobs కేటాయించబడును. ఇంటర్వ్యూలు ఈరోజు, రేపు నిర్వహించబడును. సంప్ర : 99854 61280, 98495 50083 [V- 711]

■ Wanted Fresh Graduates Male. below 25yrs. fluent in English for medical representative post. Package 23000 per month. Cell : 88850 20890, 9849091550. [NA-23827]

■ షిరిడీ సాయి వృద్ధుల ఆశ్రమము హైదరాబాద్‌లో నర్సులు, ఆయాలు, భార్యాభర్తలు, వార్డ్ బాయ్స్, కాంపౌండర్స్, సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. Ph: 9391036931, 9246585901 [HA-14726]

■ హైదరాబాద్‌లోని వృద్ధాశ్రమంలో పని చేయుటకు మనుషులు కావలెను. జీతము 12000 – 15000 + ఉచిత వసతి + భోజనము. ఫోన్: 9347556162, 8309615249 [HA-8889]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.